కథ

# చిరునవ్వు

పిల్ల ఫొటో కాస్త పరిశీలించి చూడగానే నాకు అర్థమయిపోయింది, ఈ పెళ్లి కుదరదని. అది కూడా నా వల్లే చెడిపోతుందని. అలా అనుకోగానే నా మనసంతా అదోలా అయిపోయింది.

కానీ ఏం చెయ్యగలం? చూస్తూ చూస్తూ కొరివితో తలగోక్కోలేం కదా.

నిజం చెప్పొద్దూ చరణ్, ఈయనా కు ా ఈ సంబంధం విషయంలో చాలా సంతృప్తిగా ఉన్నారు. పిల్ల ఫొటో పరీ ా చూసేవరకూ నాకూ అలాగే ఉంది.

మావాడికి ఆ పిల్లలో నచ్చిన మరో ము ్య విషయం- గత మూడేళ్ళుగా సొంతంగా ప్రాక్టీసు చేసుకుంటూ, మంచి పేరు కూడా తెచ్చుకుందట. అందంలో వీడికంటే ఒక మెట్టు ఎక్కువే.

అన్నివిధాలా మనకు తగ్గ సంబంధం అంటారీయన.

హమ్మయ్య. యిప్పటికైనా ఈయనకి నచ్చిన పిల్ల దొరికిందని ఎంత సంబరపడిపోయానో ఆయన ఆనందం చూసి.

తీరా చూస్తే ఈ పిల్ల..

అంటే నేను చూడకుండానే ఈ పిల్లని వాళ్ళుసరే అనుకోలేదనుకోండి.

అప్పటికీ కాకతీయ అనీ సప్తపదనీ, వ ారావనీ... ఏవేవో కొత్త కొత్త మ్యారేజ్ లింక్స్ నుంచి తెచ్చిన కట్టలు కట్ట ఫొటోలు చూసి చూసి విసుగొచ్చి యింక ఈయన ఈ జన్మకి కొడుక్కి ళ్ళి కుదరనివ్వరని నిశ్చయాని కొచ్చాకా యథాలాపంగా చూసి బాగానే ఉ ని చెప్పాను.

అది... అక్కడ జరిగిపోయింది పొర ాటు. వెనక్కి తిరిగి చూస్తే ఏముంది?

రేపే నిశ్చితార్థం.

ఏం చెయ్యాలి? వీళ్ళకి చెప్పటమా లేక దలకుండా కూర్చోవటమా. కూర్చుంటే ఎలా?

యిది చిన్న విషయమా?

రెండు జీవితాలకు సంబంధించిన విషయ

చిన్నదేం కాదు. తీరా చేతులు కాలాకా ఆ లు పట్టుకునేం లాభం.

మనిషికి కావలసింది మంచి మాటతీరు, ణం.

అందం, ఐశ్వర్యం కాదు.

అలాంటి మాటతీరులేని పిల్లతో తన కొ కు పెళ్ళికి తానెందుకు ఒప్పుకుంటుంది?

నయమే. ఒకరోజు ముందైనాగాని, ఈ అని తెలిసింది. ఒక్కసారిగా నాకు ఆ అమ్మాయితో పరిచయం జరిగిన వై గుర్తొచ్చింది.

ఆరోజు... మామూలుగానే ఉదయాన్నే లేచి కాఫీ తాగుతూ పేపరు చూస్తుంటే ఒక ప్రకటన నన్నాకర్షించింది.

''మహిళా జన్మభూమి కార్యక్రమంలో భాగంగా... మే ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకూ మహిళలకి ఉచిత తవైద్య పరీక్షలేకాక అవసరమైతే ఎత్తుపళ్ళని, ఒంకరపళ్ళని గంటలో స ేసి పంపిస్తామని, ఈ అవకాశాన్ని మహిళలు తప్పక వినియోగించు వాలని... ఇదీ ఆ ప్రకటన సారాంశం.

నేతిబీరకాయలో నెయ్యి ఎంతుంటుందో ఈ పరీక్షల్లో వైద్యం కూడా అంతే ఉంటుందని తెల్సినా.. చూద్దాం ఏం జరుగుతుందోనని, ఆరోజే హాస్పిటల్‌ని వెదుక్కుంటూ వెళ్ళాను. అప్పటికే ఇసకేస్తేరాలనంత జనం ఉన్నారక్కడ. పేరు నమోదు చేయించుకుని బయటికొచ్చి ఖాళీగా ఉన్న కుర్చీలో కూర్చున్నా, వచ్చేపోయే వాళ్ళని పరిశీలిస్తూ.

గమనిస్తున్న కొద్దీ లోనికెళ్ళి వచ్చేవాళ్ళ ముఖంలో నిరసన, విసుగు తప్ప ఏమాత్రం సంతృప్తి కన్పించలేకపోవటంతో, ఒకరిద్దర్ని పలకరించా విషయమేంటని.

''పండ్లు కుసింత ఎత్తుగున్నయనొచ్చినా. సరిజేస్తరంటగాని మస్తు పైసలడిగుర్రు..'' అంటూ.

ఈసడించుకుంటూ పోతున్న ఆమెని జాలిగా చూసాను. ఎందులోనో ఆయాగా రోజు కూలికి పనిచేస్తుందట. ఉచితంగా చేస్తామన్నారు కదా అని జీతం నష్టానికి శెలవు పెట్టి వచ్చిందట.

డబ్బులు తెమ్మని అడిగేదానికి, ఉచిత వైద్యమని ప్రకటనలెందుకో! పైగా జన్మభూమి ముసుగు ఒకటి. ఇదో రకమైన ఘరానా ప్రచారం. అదీ ప్రభుత్వ సాయంతో.

ఆలోచిస్తున్న నేను నా పేరు వినిపించి లోనికి వెళ్ళాను.

లోపలికెళ్ళగానే అదో ప్రపంచంలా ఉంది. దాదాపుగా అందులో పది కేబిన్లుంటాయేమో. ప్రతి కేబిన్‌లో పచ్చటి ఏప్రాన్‌లు వేసుకున్న డాక్టర్లూ, ఒక అసిస్టెంటు.

నేను లోనికెళ్ళగానే ఎదురుగా ఉన్న కేబిన్ చూపించి అందులోకి వెళ్ళమన్నాడు అక్కడ పేడ్ పట్టుకుని అటూ యిటూ తిరుగుతున్న ఓ కుర్రాడు.

సరేనంటూ లోనికెళ్ళాను. అక్కడో లేడీ డాక్టరు కూర్చునుంది. ఏప్రాన్ వేసుకోవటం వల్ల కళ్ళు తప్ప యింకేం కనపడటం లేదు.

అసిస్టెంటు వచ్చి నన్ను డెంటల్ ఛైర్ మీద కూర్చోమంది. నేను వీలుగా కూర్చున్నాకా నన్ను నోరు తెరవమని లైటు నా నోట్లో పడేటట్లుగా చేసి తాను పక్కకు పోయి నిల్చుంది పేడ్ చేత్తోపట్టుకుని.

అప్పుడొచ్చింది మూతికి గుడ్డకట్టుకున్న లేడీ డాక్టరు నా దగ్గరకి.

'' పేరు?'' అంది బకాసురుడి నోరులా తెరచి వున్న నా నోటిని వెలుతుర్లో పరిశీలనగా చూస్తూ.

చెప్పాను. ఒక నిమిషంపాటు పై పళ్ళని, కింది పళ్ళని బాగా పరిశీలించి పక్కనే ఉన్న కుర్చీలో కూర్చుని ప్రిస్క్రిప్షన్ మీద నా పేరు వ్రాస్తూ.

''క్రింద నాలుగు దంతాలు లేవు. ఎప్పుడు తీయించుకున్నారు.'' అంది తలెత్తకుండానే.

''ఎప్పుడో చిన్నప్పుడే'' అన్నాను నవ్వుతూ..

''సరే... మీ ప్రాబ్లమ్ ఏంటో చెప్పండి. దేనికోసం వచ్చారు మీరు?'' అంది ముఖానికున్న తొడుగుతీసి పక్కనపెట్టి కుర్చీలో చేరబడి నావైపు చూస్తూ.

''నా పై పళ్ళు వంకర టింకరగా ఉన్నాయి కదండి. కాస్త సరిచేసి క్లిప్పు వేస్తారేమోనని వచ్చాను.'' అన్నాను ఏమంటుందోనని ఆమె వైపే చూస్తూ.

''కింద సపోర్టింగ్ టీత్ లేవు. పైనున్న వంకర పళ్ళకి క్లిప్పు వెయ్యాలట... క్లిప్పు'' అంది వెటకారంగా ఎగతాళిగా నవ్వుతూ. అసిస్టెంటు ఏం మాట్లాడలేదు. నాకు చచ్చేంత సిగ్గేసింది. ఛ..రాకుండా ఉండాల్సింది. ఏదో ఫ్రీ అన్నారని ఆశపడ్డాను కాని, ఈ వయసులో అంత అవసరం కూడా లేదు నాకు. చెప్తే తిడతారు కూడా ఈయన. అయనెప్పుడూ అంటూనే ఉంటారు ''పన్నుమీద పన్నుంటే అదృష్టమంట లక్ష్మీ'' అని. అయినా వంకరగా ఉన్నవి పైపళ్ళు కదా. క్రిందవి లేకపోతే ఏమైంది... పైవాటికి వేసి ఊరుకోవచ్చుగా.


అదే మాటన్నాను ఆ కుర్రడాక్టరుతో.

''అలా అనుకుంటే మీరే మీ పళ్ళు చుట ఒక తీగ చుట్టేసుకుంటే పోలా- యిక్కడి కా రావటం దేనికి'' అంది వ్యంగ్యంగా.

నాకు కోపం వచ్చింది ఆమె మా కి. ''అసలు క్లిప్పు వెయ్యటం కుదురుతు ? లేదా? ఒక్క మాటలో చెప్పేదానికి ఇద ా ఎందుకు'' అదే అన్నాను నా కోపాన్ని దిగమింగుకుంటూ.

''చెప్పేదాకా ఆగండి. మీకేంటి అంత కంగారు. ఫీజు లేదనేసరికి పరుగు పరుగున రావటం అవసరం వున్నా లేకున్నా. ఆపైన మా ప్రాణాలు తియ్యటం'' అన్న డాక్టరు మాటలకి లేచి కూర్చున్నాను. తెల్లబోయింది నా స్పీడుకి.

''చూడమ్మా చూడబోతే ఈమధ్యే డాక్టరుగిరీ పూర్తి చేసినట్టున్నావ్. ఇంత చిన్న వయసులోనే నీకెందుకింత విసుగు. ఆ... నువ్వు డాక్టరువి...నీ మీద ఎంతో



నమ్మకంతో, ఆశతో వచ్చే పేషంట్సుని నువ్వి గా వెటకారంగా చూడచ్చా, వ్యంగ్యంగా మాట్లాడవ ), నాకు సపోర్టింగ్ టీత్ లేవు. సరే. క్లిప్పు వెయ్యటం కుద దు ఓ.కె. ఈ విషయంలో నన్ను ఎడ్యుకేట్ చెయ్యచ్చు కదా! అంత హే నగా మాట్లాడాల్సిన అవసరం ఉందా! చెప్తే అర్థం చేసుకునే దాన్నే కదా. న ఇలా ట్రీట్ చేస్తే మీ దగ్గరకొచ్చే పేదోళ్ళకి మీరిచ్చే ట్రీట్‌మెంట్ యింకెంత రంగా వుంటుందో.''

తెల్లబోయి చూస్తున్న ఆమెనే చూస్తూ ళ్ళీ అన్నాను.

'' అక్కడికీ పైపళ్ళకి కిందపళ్ళకి సం ంధం ఏమిటని క్లియర్‌గా అడిగాను. అప్పుడైనా చెప్పచ్చుగదా. తీగ చుట్టే కోమన్నావ్. ఎవరికివాళ్ళం అలా వైద్యం చేసేసుకోగల్గితే మీరెందుకు? అసల ఈ విషయం నిన్ను ఉద్యోగంలో పెట్టుకున్న ఆయనకి చెప్తే ఎలా ఉంటుంది కాస్త ఆలోచించు. ఫ్రీగా వైద్యం చేయించుకోవటానికి వచ్చామని నీకింత కువా? నయమే నువ్వు పళ్ళ డాక్టరు చదివావు గనుక సరిపోయింది. ఏ కాలజిస్టువో అయివుంటే నీ దగ్గరకొచ్చే పేషంట్లు మొగుడి దగ్గరకంటే ఎక్కు సిగ్గుతో చితికిపోయే వాళ్ళేమో! నువ్వు చేసే హేళనలకి. ఒక్క విషయం గుర చుకోమ్మా. నువ్వింకా చిన్నదానివి. ఒక్క చిరునవ్వుతో సగం రోగాన్ని డా నయం చెయ్యగలడు. మిగతా సగం రోగానికే డాక్టరు మందిచ్చేది. ఆ ఒక్క రు నువ్వు ఆ రోగిలో ఎంత ఆత్మ విశ్వాసాన్ని పు

**కన్నెగంటి అనసూయ**

తుందో, అంతే నమ్మకాన్ని డాక్టరు పట్ల పెంచుతుంది. ఇది గుర్తుంచుకో'' అంటూ కోపంగా బయటికొచ్చేశాను ఇంకెప్పుడూ యిలాంటి ప్రకటనలు చూసి మోసపోకూడదనుకుంటూ.

మూడున్నరేళ్ళ తర్వాత- ఆ డాక్టరు యిలా ప్రశ్నగా నా ముందు నిలబడుతుందని నేనస్సలు ఊహించలేదు.

ఏం చెయ్యాలి. ఏమీ తోచక సమస్యని ఆయన ముందు పెట్టాను, మీదే భారమంటూ.

అంతా విన్నాకా-''ఈరోజుల్లో పిల్లలంతా యిలాగే ఉంటున్నారు లక్ష్మీ. అయినా నువ్వీ మాట నాకు ముందు చెప్పద్దా? వాళ్ళకి కబురు కూడా పంపాం రేపొస్తున్నాం తాంబూలాలకి అని..''

''పిల్ల బాగానే ఉందిలే అనుకున్నానుగాని తీరా తీరిగ్గాచూస్తే ఈ పిల్ల.''

''చూడు లక్ష్మీ! ఇంతకు మించి యింకో సంబంధం తేవటం నావల్లకాదు.''

''డబ్బు, పరపతి ముఖ్యం కాదుగదా..చూస్తూ చూస్తూ ఇంత పొగరున్న పిల్లనెలా తెచ్చుకోవటం'' అన్నాను ఏం చెయ్యాలో తోచక.

''నువ్వు చెప్పింది నిజమే అనుకో, యిది ఆలోచించాల్సిన విషయమే. అయినా రచయిత్రివి కదా! నిశ్చితార్థం దాకా వచ్చిన తర్వాత మనం వద్దంటే ఆ ప్రభావం ఆ పిల్లమీద ఎంతుంటుందో ఆలోచించావా? మన వాడికేం నష్టం లేదు మగాడు కాబట్టి. ఇది కాకపోతే యింకొకటి. కాని ఆ అమ్మాయికి ముందు ముందు ఈ కారణమే పెద్ద అవరోధం కావచ్చు అవునా? కాదా?''

''అవుననుకోండి'' అన్నాను యింకా ఆలోచిస్తూనే.

''ఎలా రాసి పెట్టి వుంటే అలా జరుగుతుంది. ఏమంటావ్. ఆ అమ్మాయి ఈ మూడేళ్ళలో మారి ఉండచ్చు కదా. పాత దృష్టితో కాకుండా కొత్త దృష్టితో చూడమంటారు కృష్ణమూర్తిగారు..''

''సరే... ఒకటి చేద్దాం లక్ష్మీ. నీకు గుర్తున్నట్టే, ఆమెకీ నువ్వు గుర్తుండే ఉంటావు కదా. ఎందుకంటే తీసింది చిన్న క్లాసేమీ కాదుగదా నిన్ను గుర్తుపట్టి నాకి పెళ్ళి వద్దు అన్నదనుకో, నో ప్రాబ్లమ్. ప్రపోజల్ వాళ్ళ పక్కనుంచే వచ్చింది కాబట్టి ముందు ముందు ఎలాంటి సమస్య వచ్చినా మనకి సంబంధం లేదు. ఒకవేళ నిన్ను గుర్తుపట్టి కూడా ఏం మాట్లాడలేదనుకో, ఆ అమ్మాయి మారిపోయి ఉంటుంది అని నా నమ్మకం. సరేనా.. అయినా నీ దెబ్బకి మారిపోయే ఉంటుందిలే.

**అంబటి రాజా**

చదువు: బి.ఏ, వయసు: 22సం.లు, హాబీలు: కలంస్నేహం, అడ్రస్: అంబటి రాజా, కేరాఫ్ సింధూర ఫొటోస్టూడియో, భూపాలపల్లి, వరంగల్‌జిల్లా-506168

**బి.బాబుల్‌రెడ్డి**

చదువు: ఇంటర్, వయసు: 18సం.లు, హాబీలు: కథలు చదవటం, అడ్రస్: బి.బాబుల్‌రెడ్డి, ఇం.నెం 13/200, కాల్వకట్టవీధి, పొట్టిపద్రు రోడ్, ప్రొద్దుటూరు, కడపజిల్లా

**పి.రత్నయ్య**

చదువు: ఇంటర్, వయసు: 20సం.లు, హాబీలు: పత్రికలు చదవటం, అడ్రస్: పి.రత్నయ్య, అన్నారం, పాపన్నపేట, మెదక్ జిల్లా-502331

**ఆర్.సంజీవ్‌కుమార్**

చదువు: బి.యస్సీ, వయసు: 23సం.లు, హాబీలు: పుస్తకపఠనం, అ స్: ఆర్.సంజీవ్‌కుమార్, కే ఫ్ అశోక్, ఇం.నెం 1- -399, శాంతిన గ 503185

# హలో ఫ్రెండ్

**.వివాస్**

దువు: ఇంటర్, వయసు: 19 ం.లు, హాబీలు: క్రికెట్, అడ్రస్: ఎ. ాస్, కేరాఫ్ ఎన్.లక్ష్మి, ఇం ం 47-14-11, శ్రీముఖ కాం క్స్, ద్వారకానగర్, విశాఖ పట్న

**.పి.రామ్మోహన్ యాదవ్**

దువు: పదవతరగతి, వయ ు: 21సం.లు, హాబీలు: స్టాం ుల సేకరణ, అడ్రస్: జె. ారామ్మోహన్ యాదవ్, ఇం. ం 29-752, ధర్మవరం, అన ాపురం జిల్లా-515672

**ఎం.సాయికుమార్**

చదువు: బి.ఏ, వయసు: 29సం.లు, హాబీలు: డ్రాయింగ్, అడ్రస్: ఎం.సాయికుమార్, కేరాఫ్ వి.చలపతిరావు, చింతలపల్లి, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా

**ఎస్.కుమార్**

చదువు: బి.ఏ, వయసు: 29సం.లు, హాబీలు: పుస్తక పఠనం, అడ్రస్: ఎస్.కుమార్, విజయ కాంప్లెక్స్, సంజీవి పిళ్ళై వీధి, సర్వనమేడు, వెల్లూరు, తమిళనాడు-632001

**బి.మాధవరావు**

చదువు: ఇంటర్, వయసు: 20సం.లు, హాబీలు: పుస్తకాలు చదవటం, అడ్రస్: బి.మాధవరావు, సన్ ఆఫ్ మహాలక్ష్మినాయుడు, బొడ్డపువానిపాలెం, పరవాడ, విశాఖపట్నం-531021

**జి.ప్రశాంత్**

చదువు: బి.యస్సీ, వయసు: 20 సం.లు, హాబీలు: టీవీ చూడడం, అడ్రస్: జి.ప్రశాంత్, ఇం.నెం 4-1-111/ఎ, అశోక్‌నగర్, కరీంనగర్

**జి.ప్రభాకర్**

చదువు: ఇంటర్, వయసు: 18సం.లు, హాబీలు: క్రికెట్, అడ్రస్: జి.ప్రభాకర్, సన్ ఆఫ్ శెట్టప్ప, ఇం.నెం 6-90, శివాజీనగర్, ఇస్మాయిల్‌ఖాన్ పేట, మెదక్ జిల్లా-502296

**బి.శంకర్**

చదువు: ఎం.ఏ, వయసు: 29సం.లు, హాబీలు: ప్రకృతి ఆరాధన, అడ్రస్: బి.శంకర్, ఇం.నెం 5-57, చిట్యాలరోడ్, వనపర్తి-509103 ★

లేదంటే ప్రయివేటు ప్రాక్టీసు పెట్టి మూడేళ్ళ పన్నెండు లక్షలెలా సంపాదిస్తుంది చెప్పు'' అన్న ఈయన మాటలకి నవ్వు ా

''అది... మీకందుకే ఆమెని వదులుక ాలని లేదు. నాకు తెల్సు'' అన్నాను.

''ఛ. అలాంటిదేం లేదు'' అన్నారు నా న ్రతో శ్రుతికల్పుతూ.

మర్నాడు నిశ్చితార్థం జరిగిపోయింది అ ంసంగా.

పెళ్ళయి ఆ అమ్మాయి కాపురానికి వచ్చి నాకు సందేహంగానే ఉంది అసలు నన్ను గుర్తుపట్టిందా లేదా అని. ఆయనతో చాలాసార్లన్నాను ఈమాట. చివరికి ఒకనాడు భోజనాల టేబు దగ్గర బయటపడిపోయారీయన.

మావాడు అప్పుడు ఊళ్ళో లేడు.

గుర్తుపట్టానంది నవ్వుతూనే.

నిశ్చితార్థానికంటే ముందే నేనని తెల్సట. ఎ తెలుసో నేనడగలేదు కాని..

''మావయ్యా! చరణ్‌ని చూసి పెళ్ళికి ఒప్ప ోవాలా వద్దా అనుకున్నాను. ఎందుకంటే... ఈ అరేంజ్డ్ మేరేజెస్ మీద నా నమ్మకం లేదు మావయ్యా, కాని, అత్తయ్య గురించి ఆవిడ అభిప్రాయాల గురించి నాకు తెల్సు కదా. ఆరోజు నాకు క్లాసు తీసుకున్నావిడే అత్తయ్యని విన్నాకా, యింక ఆలోచించక్కర్లేకపోయింది'' అన్న కోడలి మాటల్ని మధ్యలోనే అందుకుంటూ.

''ఎందుకు? కోడలిగా వచ్చి నా సంగతి చూద్దామనా'' అన్నాను నవ్వుతూ.


హాలు అదిరిపోయేటట్టు బిగ్గరగా నవ్వారు మావారు నా మాటలకి.

''అయ్యయ్యో! అదేం కాదు అత్తయ్యా. నిజానికి ఎక్కడో పుట్టి విడివిడిగా పెరిగి పెళ్ళి పేరుతో ఒక్కటై అభిప్రాయాలు కలిసి బ్రతకటం చాలా కష్టమని అనుకుంటూ వుండేదాన్ని. ఆలోచిస్తే చాలా భయంగా కూడా వుండేది. కానీ-అత్తయ్యని చూసాకా-యిలాంటి సమర్థులైన అత్తగారుంటే ఎరేంజ్డ్ మ్యారేజ్‌లో ఎదురయ్యే ఎలాంటి ఒడిదుడుకులనయినా అవలీలగా ఎదుర్కో వచ్చనిపించింది మావయ్యా.''

''నువ్వు చెప్పింది కరెక్టేకాని పెద్దలు కుదిర్చిన పెళ్ళిలో అడ్జస్ట్ అవలేమని ఎందుకనుకున్నావ్?'' అడిగాను.

''మాటలూ, భావాలూ ఏమీ లేని మొక్క కూడా ఒక చోట పీకి యింకో చోట వేస్తే, మట్టీ నీరూ రెండూ ఉన్నా, సరిగ్గా నిలబడటానికి వారం పైనే పడుతుంది. తర్వాత ఏ ఆటంకం లేకుండా అదే ఎదుగుతూనే ఉంటుంది కదా! ఇక మనుష్యుల సంగతేముంది. వారం, నెలా లేదా సంవత్సరం తర్వాత కల్సిపోయినాళ్ళమే కదా.''

''అయితే నువ్వు ఈ పెళ్ళికి ఒప్పుకోవటం వెనక యింత ఆలోచన చేసావన్నమాట'' అన్నారీయన.




చేతుల్ని నేప్‌కిన్‌కి తుడుచుకుంటూ–

''మీకో ముఖ్య విషయం చెప్పనా మావయ్యా? గత మూడేళ్ళుగా ప్రాక్టీసు చేస్తూ, మంచి పేరూ, డబ్బూ సంపాదిస్తూ-ఈరోజిలా మంచి డాక్టరుగా నిలబడగలిగానంటే కారణం ఆరోజు చిరునవ్వు విలువేంటో అత్తయ్య చెప్పబట్టే'' అంటూ నా వెనకకొచ్చి తన రెండు చేతుల్ని నా మెడచుట్టూ వేసిన నా కోడలి చేతుల్ని ప్రేమగా నిమిరాను. ★